

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి బుధవారం 13-07-2022 సంపుటి : 03 సంచిక : 288 పేజీలు : 4 వెల : రూ 3-00

# అల్పపీడనంతో ఎడతెరిపిలేకుండా వర్షాలు

మహారాష్ట్ర, తెలంగాణ, ఛత్తీసిగఢ్‌లలో భారీ వర్షాలు
వరదలతో నదులకు భారీగా నీరు చేరిక
తెలుగు రాష్ట్రాల్లో ఉప్పొంగి ప్రవహిస్తున్న గోదావరి
అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణశాఖ



అమరావతి/హైదరాబాద్,జూలై12(: నైరుతి రుతుపవనాలు, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంవల్ల మహారాష్ట్ర, తెలంగాణ, ఛత్తీసగఢ్‌లలో ఎడతెరిపి లేకుండా భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. గత మూడు దీంతో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. గోదావరి ఉధృతి పెరిగింది. దీంతో ప్రమాదహెచ్చరికను జారీ చేశారు. సమీప్రాంత ప్రజలను అప్రమత్తంచేశారు. కడెంవాగు, ప్రాణహిత, ఇంద్రావతి, తాలిపేరు, కిన్నెరసాని తదితర ఉప నదులు ఉప్పొంగుతుండటంతో సోమవారం గోదావరి ఉగ్రరూపం దాల్చింది. తెలంగాణలో ఎస్సారెస్పీ, కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టుల గేట్లు ఎత్తేశారు. దీనికి ఉప నదుల నుంచి వస్తున్న వరద తోడవడంతో సరస్వతి, లక్ష్మీ బ్యారేజీల గేట్లు ఎత్తేసి.. 8.68 లక్షల క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. ఈ వరదకు ఉప నదులు, వాగులు, వంకల నుంచి వచ్చిన వరద తోడవడంతో సమ్మక్క బ్యారేజీలోకి 11.82 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. ఆ మొత్తాన్ని దిగువకు వదిలేస్తున్నారు. సమ్మక్క బ్యారేజీ దిగువన పరివాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంవల్ల సీతమ్మసాగర్‌లోకి 14,30,597 (123.62 టీఎంసీలు) క్యూసెక్కులు చేరుతుండగా.. వచ్చింది వచ్చినట్లుగా దిగువకు వదిలేస్తున్నారు. ఫలితంగా భద్రాచలంలో వరద గంటగంటకూ పెరుగుతోంది. ఇక్కడ వరద మట్టం 53 అడుగులకు చేరడంతో మూడో ప్రమాద హెచ్చరికను జారీచేశారు. గోదావరికి వరద పోటెత్తడంతో విలీన మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎటపాక, రాయనపేట, నెల్లిపాక, వీరాయిగూడెం, గౌరిదేవిపేట, నందిగామ, మురుమూరు గ్రామాల వద్ద రహదారిపైకి వరద చేరింది. ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లే భారీ వాహనాలు జాతీయ రహదారులపై నిలిచిపోయాయి. శబరి నది కూడా ఎగపోటుకు గురవుతోంది. దీంతో చింతూరు మండలంలో పలు వాగులు పొంగుతున్నాయి. ఈ ప్రాంతంలోనూ పలు గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. వరద అధికంగా ఉన్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు.ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని.. నిత్యావసర వస్తువులు, టార్పాలిన్లు సమకూర్చాలన్నారు. అలాగే, జ్వరాలు, డయేరియా ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందుజాగ్రత్తగా లక్ష వాటర్ ప్యాకెట్లు, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, ఇతర నిత్యావసర సరకులతో పాటు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను



అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ మీడియాకు తెలిపారు. అంతేకాక.. వేలేరుపాడు, కుక్కునూరులో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, జేసీ అరుణ్‌బాబు, ఐటీడీఏ పీఓ జి.శ్రీనుకుమార్, ఆర్డీఓ ఎం.ఝాన్సీరాణి ఆయా గ్రామాల్లో పర్యటించారు. పోలవరం నుంచి వస్తున్న వరద జలాలతో ధవళేశ్వరం బ్యారేజీలో సోమవారం రాత్రి బ్యారేజీలోకి 8,02,114 క్యూసెక్కులు చేరుతుండటంతో నీటిమట్టం 10.10 అడుగులకు పెరిగింది.

# వర్షాలు, వరదలపై సీఎం జగన్ సమీక్ష..

ఆ నాలుగు జిల్లాలకు రూ. 8 కోట్ల తక్షణ సాయం



తాడేపల్లి: రాష్ట్రంలో కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలు, వరదలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష చేపట్టారు. శ్రీకాకుళం నుంచి ఏలూరు జిల్లా వరకు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా గోదావరి ఉధృతి, వరద సహాయక చర్యలపై సీఎం జగన్ దిశనిర్దేశం చేశారు. ఈ సమావేశంలో హోం మంత్రి తానేటి వనిత, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.సీఎం జగన్ మాట్లాడుతూ.. గోదావరికి ముందస్తుగానే వరదలు వచ్చాయన్నారు. జులై మాసంలోనే 10 లక్షల క్యూసెక్కులకు పైగా వరద వచ్చిందని, ఇప్పుడు రెండో ప్రమాద హెచ్చరిక నడుస్తోందన్నారు. బుధవారం ఉదయానికి వరద పెరిగే సూచనలు కనిపిస్తున్నాయని తెలిపారు. 16 లక్షల క్యూసెక్కులకు చేరుకునే అవకాశం ఉందన్న సీఎం జగన్.. దీనివల్ల తలెత్తే పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మహారాష్ట్రలో భారీ వర్షాల నేపథ్యంలో గోదారినదికి వరదలు కొనసాగే అవకాశం ఉందని, ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణనష్టం జరగకూడదని అన్నారు.'కూనవరం, చింతూరుల్లో 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయి. కంట్రోలు రూమ్స్ సమర్థవంతంగా పనిచేయాలి. వి.ఆర్.పురం, కూనవరం, అమలాపురం, వేలురుపాడుల్లో 4 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయి. లైన్ డిపార్ట్‌మెంట్లు ప్రత్యామ్నాయాలతో సిద్ధంగా ఉండాలి. అవసరమైనచోట వరద సహాయక శిబిరాలు తెరవండి. సహాయ శిబిరాల్లో ఏర్పాట్లు బాగుండాలి. మంచి ఆహారం, తాగునీరు, ఇతర సౌకర్యాల ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బంది ఉండకూడదు. సహాయక శిబిరాల నుంచి ఇళ్లకు వెళ్లేటప్పుడు ప్రతి కుటుంబానికి రూ.2వేల రూపాయలు ఇవ్వండి. తక్షణ సహాయంగా వారికి ఉపయోగపడుతుంది.పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది, నర్సులు, ఇతర సిబ్బంది పూర్తిగా అందుబాటులో ఉండాలి. అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలి. పారిశుధ్యం బాగుండేలా చర్యలు తీసుకోవాలి. తాగునీటి పథకాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి. కరెంట్ సరఫరాకు అంతరాయం వచ్చిన నేపథ్యంలో అత్యవసర సర్వీసులు నడిచేందుకు వీలుగా జనరేటర్లను అందుబాటులో ఉంచుకోండి. తాగునీటికోసం ట్యాంకర్లను సిద్ధంచేసుకోవాలి.శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల పట్ల అప్రతమత్తంగా ఉండండి. చెరువులు, ఇరిగేషన్‌కాల్వలు.. ఎక్కడ బలహీనంగా ఉన్నాయో.. అక్కడ తగిన జాగ్రత్తలు తీసుకోండి. విద్యుత్ సబ్‌స్టేషన్లు ముంపునకు గురికాకుండా చర్యలు తీసుకోండి. బోట్లు, లైఫ్ జాకెట్లు.. అవసరైన ప్రాంతాల్లో సిద్ధంగా ఉంచండి. అల్లూరి సీతారామరాజు, ఈస్ట్‌గోదావరి, ఏలూరు, అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లకు రూ.2కోట్ల చొప్పున తక్షణ నిధులు ఇస్తున్నాం. వరద కారణంగా జరిగిన నష్టాలపై ఎప్పటికప్పుడు వివరాలు సేకరించి రోజువారీ నివేదికలు పంపాలని' సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

# ఏపీకి ఘనమైన చరిత్ర ఉంది: రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపది ముర్ము



మంగళగిరి: ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపది ముర్ము.. ఏపీ పర్యటనలో ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మంగళవారం మధ్యాహ్నం ఏపీకి విచ్చేశారు. అనంతరం ద్రౌపది ముర్ము.. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ ప్రతినిధులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపది ముర్ము తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వారసత్వ కట్టడాలకు ఆంధ్రప్రదేశ్ నిలయం. ఆంధ్రప్రదేశ్‌కు ఘనమైన చరిత్ర ఉంది. ఎందరో మహనీయులు తెలుగు గడ్డపై జన్మించారు. ఈక్రమంలో తెలుగు కవులైన నన్నయ్య, తిక్కన, ఎర్రప్రగడలను ముర్ము స్మరించుకున్నారు.తిరుపతి, లేపాక్షి వంటి ప్రసిద్ధ క్షేత్రాలకు ఏపీ నిలయం. స్వాతంత్ర్య సమరంలో ఏపీకి ఘన చరిత ఉంది. ఈ పోరాటంలో రాష్ట్ర మహనీయులు కీలక ప్రాత? పోషించారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంతో కీలక పాత్ర పోషించారు. రాష్ట్రంలో ప్రకృతి సహజసిద్ధమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని అన్నారు.

# ప్రధాని మోదీ తరఫున సీఎం వైఎస్ జగన్‌కు ధన్యవాదాలు: కిషన్ రెడ్డి

ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపది ముర్ము.. ఏపీ పర్యటనలో ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మంగళవారం మధ్యాహ్నం ఏపీకి చేరుకున్నారు. అనంతరం ద్రౌపది ముర్ము.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్టేజీపై సీఎం వైఎస్ జగన్.. ద్రౌపది ముర్ముకు పుష్పగుచ్చం అందించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "ప్రధాని నరేంద్ర మోదీ తరఫున సీఎం వైఎస్ జగన్‌కు ధన్యవాదాలు. ఎన్డీయే అభ్యర్థి ద్రౌపది ముర్ముకు వైఎస్సార్‌సీపీ మద్దతు పలకడం సంతోషం. అందరితో చర్చించాకే ద్రౌపది ముర్మును అభ్యర్థిగా ప్రకటించాము. రాష్ట్రపతి అభ్యర్థిగా తొలిసారి ట్రైబల్ మహిళకు అవకాశం లభించింది. పార్టీలకు అతీతంగా ముర్ముకు అందరం మద్దతు పలకాలి" అని స్పష్టం చేశారు.



# ఏపీలో జనసేన 'హ్యాష్‌గుడ్‌మార్నింగ్ సీఎం సార్' క్యాంపెయిన్

తెనాలి: ఆంధ్రప్రదేశ్‌లో 'హ్యాష్‌గుడ్‌మార్నింగ్ సీఎంసార్' క్యాంపెయిన్‌ను జనసేన చేపట్టింది. ఈ హ్యాష్‌ట్యాగ్‌తో ప్రజా సమస్యలను తీసుకుని ప్రజల్లోకి వెళ్లేందుకు జనసేన సిద్ధమైంది. మరీ ముఖ్యంగా రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిపై ఆందోళనలకు జనసేన ఈ కార్యక్రమాన్ని ఎంచుకున్నది.ఇటీవలి కాలంలో జనసేన విన్నూత్న కార్యక్రమాలను చేపడుతున్నది. కౌలు రైతులకు భరోసా కార్యక్రమాన్ని చేపట్టారు. నాలుగు ఆదివారాల పాటు ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు జనవాణి చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో జనసేనాని పవన్ కల్యాణ్ స్వయంగా పాల్గొంటున్నారు. తాజాగా 'హ్యాష్‌గుడ్‌మార్నింగ్ సీఎంసార్' అనే హ్యాష్ ట్యాగ్‌తో డిజిటల్ క్యాంపెయిన్ కార్యక్రమానికి రూపకల్పన చేశారు. రాష్ట్రంలోని రహదారుల దుస్థితిపై ఈ కార్యక్రమాన్ని ఈ నెల 15,16,17 తేదీల్లో చేపట్టనున్నారు. ఈ విషయాన్ని తెనాలిలో నిర్వహించిన మీడియా సమావేశంలో జనసేన సీనియర్ నేత నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.రాష్ట్రంలో రహదారులకు కనీస మరమ్మతులు చేపట్టడం లేదని, గాఢ నిద్రలో ఉన్న ముఖ్యమంత్రిని నిద్ర లేపడానికే 'హ్యాష్‌గుడ్ మార్నింగ్ సీఎం సార్' కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. డిజిటల్ క్యాంపెయిన్ లో స్వయంగా పవన్ కల్యాణ్ పాల్గొంటారని చెప్పారు. రోడ్ల దుస్థితిపై ఫొటోలను, వీడియోలను అప్ లోడ్ చేయనున్నారు. పెట్రోల్ పైన రూ.750 కోట్ల మేర రోడ్ సెస్ వసూలు చేస్తూ కూడా రహదారులను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం దృష్టికి రోడ్ల దుస్థితిని తీసుకొచ్చేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.




# ఏపీ ఆర్థిక శాఖ కార్మదర్శికి నాన్ బెయిలబుల్ వారెంట్

ఏపీ ఆర్థిక శాఖ కార్మదర్శి సత్యనారాయణకు హైకోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. విద్యా శాఖ బిల్లుల చెల్లింపు అంశంపై ఈ రోజు హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణకు ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రావత్, విద్యాశాఖప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ , విద్యాశాఖ కార్యదర్శి సురేష్‌కుమార్ హాజరయ్యారు. సత్యనారాయణ గైర్హాజరయ్యారు. విద్యాశాఖ బిల్లులు చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని సీనియర్ న్యాయవాది అంబటి సుధాకర్ రావు వాదనలు వినిపించారు. గైర్హాజరైన సత్యనారాయణకు హైకోర్టు న్యాయవాది జస్టిస్ బట్టుదేవానంద్ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు.



# సంపాదకీయం

బుధవారం 13-07-2022

## కులగణన పై పెరుగుతున్న మద్దతు

దేశవ్యాప్తంగా కులాలవారీగా జనాభా గణన చేపడితే 75 ఏండ్ల స్వతంత్ర భారతావనిలో బీసీ కులాల సాంఘిక, ఆర్థిక, రాజకీయ ముఖచిత్రం స్పష్టంగా తెలిసిపోతుంది. దేశంలో ఎన్ని కులాలు మనుగడలో ఉన్నాయి? మరెన్ని కులాలు, ఉప కులాలు కనుమరుగయ్యాయి ? అలాగే స్వాతంత్ర్యం ఫలితంగా అందిన ప్రజాస్వామ్య, ఆర్థిక, పారిశ్రామిక, రాజకీయ ఫలాలు ఏయే కులాలకు ఎంత శాతం అందుతున్నాయి అనే వాస్తవాలు బయటకు వస్తాయి. నేటివరకు కూడా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న కులాల పరిస్థితి ఏమిటి? వారి వాటా, వారి కేటాయింపులకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి? అనేది తేలాలంటే మాత్రం 'కులగణన' జరిగి తీరాల్సిందే సుమా!చివరికి ప్రభుత్వాలు కోర్టుల తీర్పులను కూడా అమలు చేయడం లేదు. జనాభా లెక్కలు లేకుండా ఏ ప్రాతిపదికన రిజర్వేషన్లు పెడుతున్నారో, పెంచుతున్నరో చెప్పాలని ప్రభుత్వాలను నిలదీసినా, అసంబద్ధ కారణాలు, జవాబులతో తప్పించుకుంటున్నాయి, మండల్ కమిషన్ కేసును, 1986లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మురళీధర్‌రావు కమిషన్ సిఫార్సు ప్రకారం ఎన్టీఆర్ బీసీ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 44 శాతానికి పెంచినప్పుడు కూడా కోర్టులు కొట్టివేశాయి. 2010లో కర్నాటక ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కూడా అవి చెల్లవని సుప్రీంకోర్టు కొట్టేసింది. బీసీ కమిషన్లను ఏర్పాటు చేస్తున్నప్పటికీ, వాటికీ అధికారాలు అనుకున్న స్థాయిలో లేకపోవడంతో నామ్‌కే వాస్తేగా మారిపోతున్నాయి, 1931లో తీసిన జనాభా లెక్కల ఆధారంగా ఇప్పటికీ నిర్ణయాలు తీసుకోవడం బీసీ కులాలను మోసం చేయడమే.'కేంద్ర కేబినెట్‌లో ఇంచుమించు 75 రకాల మంత్రిత్వ శాఖలు ఉన్నప్పటికీ, 70 కోట్లకు పైగా గల వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలు మాత్రం ఆశాజనకంగా లేవు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటుతున్నప్పటికీ బీసీలకు కనీసం ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకపోవడం ఈ అణగారిన వర్గాలను అవమానపర్చడమే కదా! రూ.32 లక్షల కోట్లకు పైగా గల దేశ బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి రూ.1,200 కోట్లకు మించకపోవడం చాలా బాధాకరం. దేశంలో సగ భాగానికి పైగా ఉన్న జనాభాను అభివృద్ధి చేయకుండా స్వర్ణ భారత్ ఎట్లా సాధ్యం అవుతుందో? ప్రభువులే తెలియజేయాలి. బీసీ గణన లేకపోవడం మూలంగా దేశంలో ప్రస్తుతం అమలవుతున్న బీసీ రిజర్వేషన్ల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది.ఇతర సామాజికవర్గాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి, బీసీలకు మాత్రం 27 శాతం అత్తెసరు రిజర్వేషన్లు అమలు చేయడం, ఇందులో కూడా ఏ కులానికి లేని క్రిమీలేయర్‌ను విధించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. దీని వలన కేంద్రీయ విద్యాలయాలలో, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు 13 శాతం మించి రిజర్వేషన్లు అమలు కావడం లేదని పార్లమెంటులో సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వమే ప్రకటించింది. ఎస్సీ, ఎస్టీ కేటగిరీ కిందకు రాని బీసీ కులాల జనాభా భారీ సంఖ్యలో ఉంది. కానీ, వారికి సంబంధించిన కచ్చితమైన వివరాలేవీ అందుబాటులో లేవు. ఫలితంగా అనేక మంది అనర్హులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో బీసీ రిజర్వేషన్ కింద ప్రయోజనాలు పొందుతున్నారుబీసీ కులాల గణనను చేపడితే రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 16 ప్రకారం విద్యా సంస్థలు, ప్రభుత్వరంగంలో బీసీలకు కల్పించిన రిజర్వేషన్ మరింత కట్టుదిట్టంగా అమలు చేసే సౌలభ్యం కలుగుతుంది. బీసీ కులాల గణనను కూడా చేపట్టాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాలు అసెంబ్లీలలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయం తెలిసిందే. బీసీ కులాల గణన చేపడితే అవసరమైన మానవనరులను సమకూర్చడంతో పాటు అన్ని విధాలా సహకరించడానికి పలు రాష్ట్రాల ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయి. ఇది ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ కూడా కానప్పుడు జరిగే నష్టమేమిటో ప్రభుత్వాలే నిజాయితీగా చెప్పాలి. అన్ని వర్గాల వివరాలనూ సేకరిస్తున్నారు. చివరకి గుర్రాలు, పులులు లాంటి జంతువుల వివరాలు కూడా ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. బీసీ కులాల లెక్కలు లేకపోవడం అన్యాయం. జనాభా లెక్కలు తేలితే విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు పెంచాలని, స్థానిక సంస్థల రిజర్వేషన్లు పెట్టాలని డిమాండ్ ముందుకు వస్తుందని ఆందోళనా?కులాలవారీ లెక్కలతో కులతత్వం పెరుగుతుందనడం ఊహాజనితమే. మతాలవారీగా, ఎస్సీ, ఎస్టీల లెక్కలు తీయడం లేదా? రాజ్యాంగంలోని 15(4)(5), 16(4)(5) ప్రకారం బీసీలకు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలు చేయాలని ఉంది. 243ఆ-(6), 243ు-6 ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించాలని స్పష్టంగా ఉంది. బీసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి సిఫార్సులు చేయాలంటే జనాభా లెక్కలు కావాలి. అభివృద్ధి పథకాలకు, రిజర్వేషన్లకు, పరిపాలనా సౌలభ్యానికి కులాలవారీ లెక్కలు ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రభుత్వాలు కోర్టుల తీర్పులను కూడా అమలు చేయడం లేదు. జనాభా లెక్కలు లేకుండా ఏ ప్రాతిపదికన రిజర్వేషన్లు పెడుతున్నారో, పెంచుతున్నరో చెప్పాలని ప్రభుత్వాలను నిలదీసిన, అసంబద్ధ కారణాలు, జవాబులతో తప్పించుకుంటున్నాయి, మండల్ కమిషన్ కేసును, 1986లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మురళీధర్‌రావు కమిషన్ సిఫార్సు ప్రకారం ఎన్టీఆర్ బీసీ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 44 శాతానికి పెంచినప్పుడు కూడా కోర్టులు కొట్టివేశాయి. 2010లో కర్నాటక ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కూడా అవి చెల్లవని సుప్రీంకోర్టు కొట్టేసింది.బీసీ కమిషన్లను ఏర్పాటు చేస్తున్నప్పటికీ, వాటికీ అధికారాలు అనుకున్న స్థాయిలో లేకపోవడంతో నామ్‌కే వాస్తేగా మారిపోతున్నాయి. 1931లో తీసిన జనాభా లెక్కల ఆధారంగా ఇప్పటికీ నిర్ణయాలు తీసుకోవడం బీసీ కులాలను మోసం చేయడమే. జనాభా అభివృద్ధి రేటు అన్ని కులాలలో ఒకేలా లేదు. మత విశ్వాసాలు, సంప్రదాయాల కారణంగా వృద్ధి రేటులో కూడా తేడాలున్నాయి. గతంలో కేంద్రం నియమించిన కాకా కాలేల్కర్ కమిషన్ 1961లో, 1978లో నియమించిన మండల్ కమిషన్ కూడా బీసీ జనాభా లెక్కలు తీయాలని సిఫార్సు చేసిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.'కులగణన చాలా సంక్లిష్ట ప్రక్రియ అని, ఆచరణలో సాధ్యం కాదని కేంద్రం వితండవాదం చేస్తున్నది. 2011లో జరిపిన సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వేలో 46 లక్షల కులాలు/ ఉపకులాల పేర్లు ప్రజలు చెప్పారని సుప్రీంకోర్టుకు దాఖలు చేసిన అఫిడవిట్‌లో కేంద్రం పేర్కొన్నది. 1931లో బ్రిటీషు వారు జరిపిన జనగణనలో దేశంలో 4,147 కులాలున్నట్లు తెలిపింది.

# కాపు, బలిజల లెక్కలేంటీ

తిరుపతి, జూలై 12, ఏపీలో రాజకీయపరిణామాలు వేగం పుంజుకుంటున్నాయి. జగన్ నాయకత్వంలోని వైసీపీ ప్రభు త్వం విఫలమయి, వైసీపీ నేతల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందనాలి. మరో వంక నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో టిడిపీ మళ్లీ అధికారంలోకి రావాలన్న ఆకాంక్ష జనంలో వస్తున్న స్పంద నతో బాగా తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న టిడిపీకి జనంలో మళ్లీ మద్దతు లభిస్తోంది. గట్టిగాఅనుకుంటే 2024లోఅధికారంలోకిరావడానికిఅవకాశాలు లేకపోలేదన్న ధీమా వ్యక్తం చేస్తున్నా రు టిడీపీ శ్రేణులు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కాపు సామాజిక వర్గం కూడా తమ అధికార ఆకాంక్షలను వ్యక్తం చేస్తూ సమావేశమై ఒక గట్టి నిర్ణయానికి రావడానికి సమాయత్తమవుతున్నారు. తిరుపతిలో ఒక ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో గ్రేటర్ రాయలసీమ బలిజ ఆత్మీయ సమావేశం జరిగింది.ఈభేటీకి రాయల సీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి పెద్ద ఎత్తున బలిజ సామాజికవర్గానికి చెందిన నేతలు హాజయ్యా రు. చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు, మాజీ ఎంపీ సి.రామచంద్రయ్య, మాజీ ఎమ్మెల్సీ చెంగల రాయులు, మాజీ ఎమ్మెల్యే మనోహర్, సుగణమ్మ తదితరులు ఈ సమావేశంలో పాల్గొ న్నారు.గ్రేటర్ రాయలసీమలోని ఆరు జిల్లాలలో బలిజల జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ.. తగిన ప్రాతినిధ్యం దక్కలేదు. ఒకరిద్దరు ఎమ్మెల్యేలతో సరిపెట్టుకోవాల్సి వస్తోంది. మా సామాజికవర్గం నుంచి ఎంపీలు లేరు. రాజ్యసభకు ప్రాతినిధ్యం లేదు. మిగతా ఏడు జిల్లా ల్లోని కాపులకు తగిన ప్రాతినిధ్యం లభించింది. వారు రాజకీయంగా ముందంజ వేశారు. అందుకు విరుద్ధం కాదు కానీ వాళ్లకు మేం సరైన బలం ఇవ్వలేక పోతున్నామని కాపులు భావిస్తున్నారు. ఎక్కువ జనాభా ఉన్న బలిజలకు కనీసం 20-30 ఎమ్మెల్యే లు, 4-5 ఎంపీలు, 4-5 ఎమ్మెల్సీ పదవులు దక్కాల్సి ఉంది. కాపు కులస్తులు రాజకీయంగా ఎదగడానికి ఏ పార్టీ అయినా సరే సహకారం అందించాలని ఈ సమావేశంలో నిర్ణయించామని అన్నారు. ఓసీలైన బలిజ లకు రిజర్వేషన్ లేకపోవడం తో వెనుక బడ్డారు, దాన్ని ఎలా అధిగమించాలనే విషయమై తిరుపతి సమా వేశం చర్చించినట్టు తెలుస్తోంది. పార్టీ ఏదైనా సరే మా వాళ్ల ప్రాతినిధ్యం పెరగాలన్నదే మా ఉద్దేశం. ఈ సమావే శానికి పార్టీలకు అతీతంగా నాయకులంతా వచ్చారు.కమ్మ, రెడ్డిలకు కాపుల ఊసే ద్వితీయస్థానం, వారికి దక్కాల్సిన హక్కును నిరాకరిస్తూ రాజకీయంగా అధి కారం చెలాయిస్తున్నా రని ఆరోపిస్తున్నారు. సుమారు నూట ఇరవై సంవత్సరాల క్రితం, బహుశా పంతొ మ్మిదవ శతాబ్దం చివరిలో, వారి సామాజిక స్థితి కమ్మల కంటే ఎక్కు వగా ఉందని కాపులు నమ్ముతారు. కానీ కమ్మలు వ్యాపారం, వాణిజ్యం, విద్యను వేగంగా తీసుకున్నారు. చాలా కట్టుదిట్టంగా కమ్మలు సామా జిక అభివృద్ధి క్రమంలో అగ్రస్థానానికి చేరుకోవడా నికి వేగంగా అడుగులు వేయగలిగారని వారి చరిత్ర పేర్కొంది. ఉద్యోగాలు, చదువుల విషయంలో తాము వెనుకబడి ఉన్నామని చెబుతూ కాపు సామాజికవర్గం స్వాతం త్ర్యానికి ముందు తమ లాగే వెనుకబడిన కులాల కేటగిరీలో చేర్చాలని డిమాండ్ చేస్తోంది. 1993 లో కాపు లను 'వెనుకబడిన కులాల్లో' చేర్చాలని కోరుతూ మొదటి పెద్ద నిరసన ప్రదర్శన జరిగింది. ఆ తర్వాత 1994లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఆదేశాన్ని గౌరవించలేదని కాపు నాయకులు ఆరోపి స్తున్నారు.రాయలసీమలో తమ జనాభా 27 శాతం ఉంటుందని. కానీ ఒకే ఒక్క ఎమ్మెల్యే ఉన్నారని బలిజ నేతలు తెలిపారు. ఒంగోలు, నెల్లూరు జిల్లాలను కూడా కలుపుకుంటే.. తమ వర్గం నుంచి కేవలం ఇద్దరు ఎమ్మె ల్యేలు మాత్రమే ఉన్నారన్నారు. బలిజ సామా జికవర్గం సీట్లను అడిగే స్థాయి నుంచి మరొకరికి సీట్లు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఈ సమావేశానికి హాజరైన కొందరు నేతలు అభిప్రాయపడ్డారు. తెలుగు రాష్ట్రాల్లో ని కాపు, తెలగ, ఒంటరి, మున్నూరు కాపు, తూర్పు కాపు, బలిజ తదితర ఉప వర్గాలన్నీ కాపు సామాజిక వర్గం కిందకు వస్తాయి. తెలుగు రాష్ట్రాల్లో ఈ సామాజికవర్గం జనాభా ఎక్కువ. ముఖ్యంగా ఆంధ్రాలో 27 శాతం జనాభా తమ వర్గానిదేనని కాపులు చెబుతుంటారు. అయినా సరే రాజకీయంగా తమకు తగిన ప్రాతి నిధ్యం దక్కడం లేదనే భావన ఈ వర్గంలో ఉంది. కేవలం ఎమ్మెల్యే సీట్లతో సరిపెట్టుకోవాల్సి వస్తోందని, రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని కాపులు చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ వర్గానికి చెందినవారనే సంగతి తెలిసిందే. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ తిరుపతి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. ఇంతకు ముందు చిరంజీవి సైతం తిరుపతి నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా కాపులు మళ్లీ ఉద్యమించితే జగన్ అధికార కాంక్ష దెబ్బ తినే అవకాశం దెబ్బతినవచ్చు.

# పాపం..టీడీపీ... దారెటు

విజయవాడ, జూలై 12, రాష్ట్రపతి ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. పట్టుమని పది రోజుల సమయం కూడా లేదు. దేశంలోని ప్రధాన పార్టీలతోపాటు.. తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పక్షాలు దేశాధ్యక్షుడి ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలో నిర్ణయం తీసేసుకున్నాయి. కానీ.. ఇప్పటి వరకు టీడీపీ నిర్ణయం ఏంటన్నది బయటకు రాలేదు. పార్లమెంటులో.. అసెంబ్లీలో పెద్దగా ప్రభావం చూపని స్థితిలో టీడీపీ సభ్యులు ఉన్నారు. జగన్‌కు జైకొట్టగా మిగిలిన 20 మంది ఎమ్మెల్యేలు.. ముగ్గురు లోక్‌సభ, ఒక రాజ్యసభ సభ్యుడు తెలుగుదేశానికి ఉన్నారు. అందుకే టీడీపీ మద్దతు కావాలని ఏ పక్షమూ ఇంత వరకు అడగలేదని తెలుస్తోంది. పైగా హడావుడిగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం లేదనే ఆలోచనలో ఉందట టడీపీ.టీడీపీ వర్గాల్లోనే దీనిపై రకరకాల చర్చలు జరుగుతున్నాయి. గతంలో రాష్ట్రపతి ఎన్నికలంటే టీడీపీ కీలక పాత్ర పోషించిన సందర్భాలు ఉన్నాయి. అబ్దుల్ కలాంను రాష్ట్రపతిగా ఎంపిక చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నాయి పార్టీ శ్రేణులు. అలాంటిది ప్రస్తుతం సీన్ మొత్తం రివర్స్. రాష్ట్రపతి ఎన్నికల్లో టీడీపీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో ఏమో.. బీజేపీ, కాంగ్రెస్, టీఎంసీ ఇలా ఎవ్వరూ చంద్రబాబును.. టీడీపీని పలకరించలేదు. గతంలో జాతీయస్థాయిలో చక్రం గిర్రున తిప్పిన స్థితి నుంచి అసలు మద్దతు కూడా కోరాల్సిన అవసరమే లేదనే రీతిలో జాతీయ స్థాయిలో టీడీపీ ఇమేజ్ పడిపోయిందని పార్టీ వర్గాలు నిట్టూరుస్తున్నాయి.గతంలో రాంనాథ్ కోవింద్ రాష్ట్రపతి అభ్యర్థిగా ఏపీకి వచ్చారు. టీడీపీ ఎమ్మెల్యేలు.. ఎంపీల మద్దతు కోరారు. ప్రస్తుతం అలా మద్దతు కోరే సంగతి దేవుడెరుగు.. అసలు ఏపీలో టీడీపీ అనే పార్టీ ఉందనే విషయాన్ని మరిచిపోయినట్టు జాతీయ పార్టీలు వ్యవహరించాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి పార్టీ వర్గాలు. ప్రత్యక్షంగా కాకున్నా.. కనీసం ఫోనైనా చేయకపోవడంపై పసుపు శిబిరాన్ని ఆందోళనలో పడేసిందట. గతంలో స్థానిక పరిస్థితులను వదిలేసి.. జాతీయ రాజకీయాల మీద ఎక్కువగా ఫోకస్ పెట్టిన పాపానికి.. ఇప్పుడు రాష్ట్రంలోనూ.. జాతీయ స్థాయిలోనూ టీడీపీ అవమానాలను ఎదుర్కొంటుందనే చర్చ పార్టీలోనే ఉందట. వాస్తవాలను విస్మరించి.. శక్తికి మించిన అంచనాలతో ఏదేదో ఊహించుకుని రాజకీయం చేస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందని కొందరు తెలుగు తమ్ముళ్లు దెప్పిపొడుస్తున్నారట.

## టీడీపీ వన్ వేలో ప్రయాణిస్తుందా

గుంటూరు, జూలై 12, (న్యూస్ పల్స్) ఎన్నికల్లో ఎదురైన చేదు అనుభవమో ఏమో.. అభ్యర్థుల విషయంలో గతానికి భిన్నంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు చంద్రబాబు. ఆయన రూటు మార్చేశారని భావిస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. మహానాడు తర్వాత చంద్రబాబు వైఖరిలో చాలా మార్పు వచ్చింది. ఆ మార్పు ఎలాంటిదో చంద్రబాబు నిర్వహిస్తున్న బాదుడే బాదుడు కార్యక్రమంలో గమనిస్తోంది పార్టీ కేడర్. ఎప్పుడూ లేనట్టుగా టీడీపీని వన్ వేలో తీసుకెళున్నారని చర్చ జరుగుతోంది. తాజాగా ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో చంద్రబాబు ఎక్కడా చూద్దాం.. చేద్దాం అనే మాటలు కాకుండా.. క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.మూడు రోజుల పర్యటనలో తొలిగా మదనపల్లె, రెండో రోజు పీలేరు తదితర ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటించారు. వచ్చే ఎన్నికలకు ఎలా సన్నద్ధం కావాలో పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేస్తారని అనుకుంటే.. అభ్యర్థుల విషయంలో స్పష్టత ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. అభ్యర్థుల ప్రకటన జాప్యం వల్ల ఓడిపోతున్నామని మీటింగ్‌కు ముందు ఆవేదన చెందిన నేతలకు ఆయన షాక్ ఇచ్చారు. పీలేరు సహా, రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి, తంబళ్లపల్లి, పుంగనూరు, మదనపల్లి నియోజకవర్గాల సమీక్షల్లో సూటిగా సుత్తిలేకుండా తన అభిప్రాయాన్ని చంద్రబాబు చెప్పేశారు. అభ్యర్థులు ఎవరో ఏంటో.. సంకేతాలు ఇచ్చేశారు. ఇదే టీడీపీ శ్రేణులను ఆశ్చర్యపరిచింది.వాస్తవానికి వచ్చే ఎన్నికల్లో జనసేనతో పొత్తు ఉంటుందనే చర్చ టీడీపీలో ఉంది. చంద్రబాబు పర్యటనలో ఆ ఉసే లేకుండా.. ప్రకటనలు వచ్చాయి. పీలేరులో నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి, పుంగనూరులో చల్లా బాబు గెలుస్తారని టీడీపీ అధినేత చెప్పారు. రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి, తంబళ్లపల్లి, మదనపల్లిలో గ్రూపు రాజకీయాలకు పాల్పడుతున్న వారికి క్లాస్ తీసుకున్నారు. రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడిగా ఉన్న శ్రీనివాసరెడ్డి, కొత్తగా టీడీపీలో చేరిన గంటా నరహరిలను పరిచయం చేస్తూనే.. ఇద్దరినీ సర్దుబాబు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఒకరిని కడప పార్లమెంట్‌కు.. మరొకరిని రాజంపేటకు పంపుతామని చెప్పారు. గతంలో డోన్‌లో సుబ్బారెడ్డిని అభ్యర్థిగా ప్రకటించిన సమయంలోనే పొత్తులపై ఆలోచించకుండా చంద్రబాబు అలా ఎలా ప్రకటన చేస్తారని చర్చ సాగింది. తాజా పర్యటనలో ఆయన మరింత దూకుడు ప్రదర్శించారు.నగరిలో బాదుడే బాదుడు కార్యక్రమంలో వన్ మ్యాన్ షో చేశావని గాలి భాను ప్రకాష్‌ను అభినందిస్తూనే.. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుస్తారని జోస్యం చెప్పేశారు. ఇలా టూర్ చేసిన ప్రతీచోటా అభ్యర్థులపై స్పష్టత ఇస్తూ వెళ్లడం తమ్ముళ్లను ఆలోచనలో పడేస్తోంది. పొత్తులు లేకుండా ఎన్నికల్లో సింగిల్‌గా వెళ్లడానికే టీడీపీ అధినేత నిశ్చయించుకున్నారా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఒకవేళ పొత్తులు కుదిరినా సులువుగా గెలిచే సీటును ఎందుకు ఇవ్వాలనే ఆలోచన కావొచ్చని మరికొందరు అభిప్రాయ పడుతున్నారట. అదే నిజమైతే అప్పట్లో కుప్పంలో వన్‌సైడ్ లవ్ అని పవన్ కళ్యాణ్‌కు ఎందుకు ఆఫర్ ఇచ్చారనేవాళ్లూ ఉన్నారు.జిల్లాలో జనసేన నేతలు మదనపల్లె, రైల్వే కోడూరు సీట్లపై ఆశలు పెట్టుకున్నారు. టీడీపీతో పొత్తు కుదిరితే ఆ రెండు అడగాలని చూస్తున్నారట. కానీ.. చంద్రబాబు తాజా ప్రకటనలు.. జనసేన శ్రేణులను సందిగ్ధంలో పడేశాయట. మరి.. వన్‌వేలో సైకిల్‌ను తీసుకెళ్లడం వెనక టీడీపీ అధినేత ఉద్దేశం ఏంటో కాలమే చెప్పాలి.

# మాజీ మంత్రి గారికి తిప్పలు తప్పవా



నెల్లూరు, జూలై 12, అనిల్ కుమార్ యాదవ్. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే. 2019 నుంచి మొన్నటి క్యేబినెట్ పునర్ వ్యవస్థీకరణ వరకు రాష్ట్ర మంత్రి. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 90 ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2014లో వైసీపీ అభ్యర్థిగా అదే సెగ్మెంట్ నుంచి గెలిచి అసెంబ్లీలోకి అడుగుపెట్టినా.. ప్రతిపక్ష పాత్రకే పరిమితం కావాల్సి వచ్చింది. 2019లో రెండోసారి గెలిచాక కేబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పటి అనిల్‌కు.. మంత్రి అయ్యాక కనిపించిన అనిల్‌కు చాలా తేడా ఉందనేది నియోజకవర్గంలోని వైసీపీ నేతలు చెప్పేమాట. మంత్రిగా ఆయన తీరులో చాలా మార్పు వచ్చిందని చెబుతారు.మంత్రిగా ఉన్న మూడేళ్లూ నియోజకవర్గంలోని వైసీపీ సీనియర్లను విస్మరించారనే ఆరోపణలు అనిల్‌పై ఉన్నాయి. సీఎం జగన్ మీద అభిమానంతో ఎన్నికల్లో అనిల్‌కు మద్దతిచ్చిన బలమైన సామాజికవర్గానికి చెందిన కొందరు ఆయనతో అంటీముట్టనట్టు ఉంటున్నారట. మినిస్టర్‌గా తన వర్గానికే అనిల్ ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపిస్తుంటారు. అనిల్ సమీప బంధువొకరు అన్ని వ్యవహారాల్లో తలదూర్చి భారీగా వెనకేసుకున్నట్టు వైసీపీ వర్గాలే ఆరోపిస్తున్నాయి. దాదాపు 13 కోట్లతో నిర్మించిన విలాసవంతమైన భవనాన్ని వాళ్లు ఉదాహరణగా చూపిస్తున్నారట. చెన్నై, బెంగళూరుల్లో ఖరీదైన ఆస్తులు పోగేసినట్టు చెవులు కొరుక్కుంటున్నారట. ఈ కారణంగానే మొదటి నుంచి అనిల్ కోసం పనిచేసిన పలువురు క్రమంగా దూరం జరుగుతున్నారట.అనిల్‌కు మొదటి నుంచి అనుచరుడిగా ఉన్న నెల్లూరు నగరాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్.. ప్రస్తుతం మాజీ మంత్రి కార్యక్రమాల్లో కనిపించడం లేదు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంత్రి అయ్యాక అనిల్ అనుచరుల్లో చాలా మంది ప్లేట్ ఫిరాయించేశారు. పైగా నెల్లూరు సిటీలోని ప్రజల్లో అనిల్‌కు బలం తగ్గిందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయట. ఈ కారణంగానే వచ్చే ఎన్నికల్లో ఆయన్ని వెంకటగిరి నుంచి బరిలో దింపాలని అనుకుంటున్నారట. ఆ విషయాన్ని అనిల్ చెవిలో కూడా వేశారట.వెంకటగిరిలో ప్రస్తుతం వైసీపీ ఎమ్మెల్యేగా ఆనం రామనారాయణరెడ్డి ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన ఏం చేస్తారనేదానిపై సందిగ్ధత ఉంది. ఆయన కుమార్తె కైవల్య ఇటీవల టీడీపీ నేత లోకేష్‌తో సమావేశమై.. ఆత్మకూరు టికెట్ అడిగినట్టు ప్రచారం జరుగుతోంది. దాంతో ఆనం టీడీపీలోకి వెళ్తారని భావిస్తున్నారు. అందుకే వెంకటగిరిలో అనిల్‌ను బరిలో దింపే యోచన చేస్తున్నారట. అనిల్ బీసీ సామాజివర్గం కావడం.. వెంకటగిరిలో ఆ సామాజికవర్గం ఓటర్లు ఎక్కువగా ఉండటం రాజకీయంగా కలిసి వస్తుందని లెక్క లేస్తున్నారట. పార్టీ సమావేశాల్లో తాను నెల్లూరు నుంచే పోటీ చేస్తానని అనిల్ చెబుతున్నా.. అనుచరులకు మాత్రం వెంకటగిరిలో పోటీపై సంకేతాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. నియోజకవర్గం మార్పు వల్లే నెల్లూరు సిటీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అనిల్ పట్టించుకోలేదనే ప్రచారం జరుగుతోంది. వెంకటగిరిపై వైసీపీ నుంచి పూర్తిస్థాయిలో స్పష్టత వచ్చాక అక్కడ ఎక్కువగా ఫోకస్ పెడతారని భావిస్తున్నారు. మరి.. మాజీ మంత్రి అనిల్ మనసులో ఏముందో.. పార్టీ ఎలాంటి ఆదేశాలు ఇస్తుందో కాలమే చెప్పాలి.

## పరవళ్లు తొక్కుతున్న విశిష్ట గోదావరి

నరసాపురం వరద నీటితో వశిష్ట గోదావరి పరవళ్ళు తొక్కుతోంది... గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతంలో వరదలు ముంచెత్తుతున్నాయి. ధవలేశ్వరం ఆనకట్ట నుండి 400 క్యూసెక్కుల వరద నీరు సముద్రంలోకి వదలడంతో నరసాపురం గోదావరి ఒక్కసారిగా వరద నీటితో పరవళ్ళు తొక్కుతుంది. ముందస్తు హెచ్చరిక లేకపోవడంతో మత్స్యకారులు వలకట్లు జాగ్రత్త చేసుకోవడంతో సుమారు ఆరు లక్షల రూపాయలు నష్టపోయామని మత్స్యకారులు వాపోతున్నారు. మంగళవారం ఉదయం నుండి ఉభయగోదావరి పంటు రాకపోకలు నిలిచిపోయాయి.

## పశువులపాకగా మారిన ఆసుపత్రి

అనకాపల్లి అనకాపల్లి జిల్లా, దేవరాపల్లి మండలకేంద్రంలో వర్షంపడితె ప్రభుత్వ ఆసుపత్రి పశువుల పాకగ మారింది. రెండు రోజులు నుండి కురుస్తున్న చిన్నిపాటి వర్షాలకే దేవరాపల్లి ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి చాల అధ్వాన్నంగామారింది . శనివారం గర్భిణి లు గోడుగులు పట్టుకొని వైద్యం చేయించుకున్నారు. తాజాగా సోమవారం అర్ధరాత్రి ఇద్దరు గర్భిణీలు గోడుగులు క్రిందనే ఇద్దరు బిడ్డలకు జన్మనించారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న తెలిపారు. నాడు నేడు పనులతో 45 లక్షలు రూపాయలు ఖర్చుతో పనులు చేపడుతున్నట్లు ప్రకటించారు. పెచ్చులు ఊడగొట్టి రీపేరు చేయకుండా వదిలేసారు. దీంతో ఆసుపత్రి పరిస్థితి దయనీయంగా మారింది. రోజూ ఇద్దరు డాక్టర్లు, వందలాది మంది రోగులు, గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం రాత్రి ఇద్దరు గర్భిని స్త్రీలు డెలివరీకి ఆసుపత్రి వస్తె ఆసుపత్రి మొత్తం కారిపోవడంతో ఆసుపత్రి లోపల గోడుగులు వేసుకొని ఇద్దరు బిడ్డలకు జన్మించిన సంఘటన జరిగింది. బిడ్డలు పుట్టిన కోంత సేపటికె కరంటు పోవడం జనరేటర్ లేకపోవడం ఇన్వ్టర్ ఒకగదికే పరిమితం అవ్వడం ప్రసూతి పెసెంట్లు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# ఇంటింటికీ పైప్‌లైన్ గ్యాస్ పనులు షురూ

నెల్లూరు, జూలై 12, రాష్ట్రంలో ఇంటింటికీ పైప్‌లైన్ గ్యాస్ అందించేందుకు అనుమతులు పొందిన ఏజీ అండ్ పీ గ్యాస్ పరిశ్రమ పనులు షురూ చేసింది. రాష్ట్రంలోని నెల్లూరు, చిత్తూరు, తిరుపతి పట్టణాల్లో ఇంటింటికీ గ్యాస్ కనెక్షన్ల ప్రక్రియ కూడా ప్రారంభమైందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. పంచాయితీ పరిధిలోని ఓజ్లీలో ఏజీ అండ్ పీ గ్యాస్ పరిశ్రమ పనులను సూళ్లూరు పేట ఆర్డీఓ పరిశీలించారు. పరిశ్రమ నిర్మాణంలో నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనేది ఆయన సర్వే సిబ్బందితో కలిసి నిశితంగా సమీక్షించారు. చెరువులో గానీ, గురుకుల పాఠశాల, వాకాటి వారి కండ్రిగ, రాజు పాలెం ఎస్టీకాలనీలకు సమీపంలో నిర్మాణాలు ఏమైనా చేపట్టారా అనే అనుమానాల నేపథ్యంలో ఈ పరిశీలన జరిపినట్టు ఆయన వెల్లడించారు. సందేహాల నివృత్తి కోసం పరిశ్రమ ప్రతినిధులు, గ్రామస్తులతో అధికారుల బృందం మాట్లాడింది. ఈ సందర్భంగా పరిశ్రమ ప్రతినిధులు తమ పరిశ్రమ ఏర్పాటు సంబంధిత వివరాలు అందించారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) కంపెనీగా ఏజీ అండ్ పీ ప్రథమ్‌కు 12 సీజీడీ లైసెన్‌లనుపెట్రోలియం? సహజవాయు నియంత్రణ మండలి (పీఎన్ జీఆర్‌బీ) మంజూరు చేసింది. వీటి ద్వారా దేశవ్యాప్తంగా 34 జిల్లాల్లో ప్రతి రోజూ వినియోగం కోసం గ్యాస్‌ను ఏజీ అండ్ పీ అందిస్తుంది. అలా సంస్థ సరఫరా చేస్తోన్న ఓ గ్రామమే నెల్లూరు జిల్లాలోని ఓజ్లి గ్రామం.జ్లీ వద్ద ఎల్‌సీఎన్‌జీ స్టేషన్‌ను ఏర్పాటుచేయడం కోసం పెట్రోలియం ఎక్స్‌ప్లోజివ్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (పెసో), ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) ; డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ అండ్ హెల్త్, బాయిలర్స్, ఫ్యాక్టరీస్ (డిష్); ద ఫైర్? స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ (ఫైర్ ఎన్ ఓసీ), నెల్లూరు నగరాభివృద్ధి సంస్థ (నుడా), అపెక్స్ సేఫ్టీ స్టాట్యూటరీ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి కంపెనీ అవసరమైన అన్ని అనుమతులను తీసుకుంది. వీటితో పాటుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అంగీకారం (సీటీఈ) సైతం పొందింది. పరిశ్రమ ఏర్పాటులో వర్తించేటటువంటి అన్ని చట్టాలకూ, అదే విధంగా స్టెయినబల్ గ్యాస్ ఆర్థిక వ్యవస్థ సృష్టికి తాము కట్టుబడి ఉన్నామని సంస్థ ప్రతినిధులు వివరించారు.

# ఉగ్రరూపం దాల్చిన గోదావరి



కొవ్వూరుగోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. గంట గంటకు గోదావరి కి వరద ఉధృతి పెరుగుతోంది. కొవ్వూరు గోష్పాద క్షేత్రం లో ఆలయాలు నీట మునిగాయి. జిల్లా కలెక్టర్ మాధవి లత వరద ప్రభావం పై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారు. భక్తులను స్థాన ఘట్టాల్లో నదీ పరివాహ ప్రాంతాల్లో దిగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసారు.

# శ్రీవారిని దర్శించుకున్న గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని

తిరుమల గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని మంగళవారం ఉదయం తిరుమల లో శ్రీవారిని దర్శించుకున్నారు. తరువాత అయన మీడియాతో మాట్లాడారు. నా కుటుంబ సభ్యులు, నా నియోజకవర్గ ప్రజలు, సీఎం జగన్ కుటుంబ సభ్యులు, వైసీపీ ప్రభుత్వం బాగుండాలని ప్రార్ధించా. కాయలు ఉన్న చెట్లపైనే రాళ్ళ దెబ్బలు తగులుతాయి... పచ్చ మీడియా., ప్రతిపక్షం జగన్ ప్రభుత్వం పై విషం చిమ్ముతున్నాయని విమర్శించారు. దేవుడి ఆశీస్సులు., ప్రజల ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటాయని సీఎం జగన్ అంటుంటారు . ప్రజలకు మేలు చేయాలనీ మా ప్రభుత్వం పనిచేస్తోంది. జగన్ ను భ్రష్టు పట్టించాలనే కొన్ని మీడియా సంస్థలు., దత్తపుత్రుడు., టీడీపీ ప్రయత్నాలు చేస్తున్నాయి. తప్పు ఉంటె మమల్ని దేవుడు శిక్షిస్తాడని అన్నారు.

# మునిసిపల్ కార్మికుల సమస్యలను పరిష్కారించాలి

## సీఎం జగన్ కు సిపిఐ రామకృష్ణ లేఖ



విజయవాడ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ లేఖ రాసారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, సమ్మె విరమింప చేయండి. గత 3 సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించిన పారిశుధ్య కార్మికుల సమస్యలు విస్మరించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదు. అసలే వానాకాలం వల్ల పారిశుధ్యం లోపించి వ్యాధులు వ్యాపించి, అనారోగ్య పరిస్థితులు నెలకొనే ప్రమాదం పొంచి ఉంది. మున్సిపల్ కార్మికుల హెల్త్ అలవెన్స్ బకాయలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సమాన పనికి సమాన వేతనం, సిబ్బందిని పెంచడం వంటి పలు సమస్యలను తక్షణమే పరిష్కరించండని అన్నారు.

# దుమారం రేపుతున్న సత్యకుమార్ వ్యాఖ్యలు

విజయవాడ, జూలై 12, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ స్నేహ సంబంధాలు, అదో రకంగా, కొంచెం చాలా చిత్రంగా ఉంటాయి. అ రెండు పార్టీలు మిత్ర పక్షాలు కాదు. అలాగని శతృపక్షాలుఅసలే కాదు. బీజేపీ సారధ్యంలోని అధికార ఎన్డీఏ కూటమిలో వైసీపీ భాగస్వామ్యపక్షంకాదు. అయినా,బీజేపీసహా ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల నాయకులకంటే, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహా వైసీపీ నాయకులు ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా'కు ఎక్కువ గౌరవం ఇస్తారు. ఎందుకు ఏమిటీ, అన్నది మళ్ళీ మళ్ళీ చెప్పుకోవలసిన అవసరం లేదు. ముఖ్యమంత్రి మెడ మీద వెళ్ళాడుతున్న అక్రమాస్తుల కేసులే, అందుకు కారణం. అందుకే,ఆ రెండుపార్టీలశత్రుమిత్ర సంబంధాల విషయంలో, అప్పుడప్పుడు ఆసక్తికర చర్చ జరుగుతూ ఉంటుంది. అయితే, ఎవరి రాజకీయం వారిది అయినా, పరస్పరం ఇచ్చి పుచ్చుకునేవిషయంలో మాత్రం,ఎలాంటి మొహమాటం లేకుండా, నువ్వొకందుకు పోస్తే, నేనొకందుకు తాగుతున్నా,అన్న పద్దతిలో రెండు పార్టీలు ఎప్పటికీకలవనిరైలుపట్టాల్లాగాకలవకుండానే కలిసి ప్రయాణం చేస్తున్నాయి. అందుకే, రెండు పార్టీలను రాజకీయ విశ్లేషకులు, రహస్య ప్రేమికులుగా అభివర్ణిస్తుంటారు. వైస్సీపీ ఎన్డీఏ భాగస్వామ్య పార్టీ కాదు, కానీ, రాష్ట్రపతి ఎన్నికల ప్రకటనకు ముందు నుంచి కూడా, రాజకీయ విశ్లేషకులు వైసీపీ ఓటును ఎన్డీయే ఖాతాలో కలిపే లెక్కలు వేశారు. ఎన్డీయే గెలుపునకు అవసరమైన స్వల్ప వ్యత్యాసాన్ని, వైసీపీ, ఒరిస్సాలో అధికారంలో ఉన్న బీజేడీ భర్తీ చేస్తాయని, సో.. ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్ధి గెలుపుకు ఢోకా లేదని విశ్లేషకులు బహిరంగ చర్చల్లో పేర్కొన్నారు. అయినా, ఉభయ పార్టీల నాయకత్వం అవునని కానీ, కాదని కానీ, తమ మధ్య ఇంకా చర్చలే జరగలేదని కానీ, ఒక ప్రకటన చేసిన పాపాన పోలేదు. ముఖ్యంగా వైసీపీ నాయకత్వం, అంతేగా, అంతేగా అన్నట్లుగా మౌనంగా ఉండిపోయింది. మామూలుగా అయితే మౌనం అర్ధాంగీకారం అయితే కావచ్చునేమో కానీ, ఈ విషయంలో మాత్రం సంపూర్ణ అంగీకారంగానే అంతా భావిస్తున్నారు. అయితే ఇప్పుడు, ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్ధి, ద్రౌపతి ముర్ము, అన్ని పార్టీల మద్దతు కోరేందుకు విజయవాడ వస్తున్నసమయంలో. రెండు పార్టీల మధ్య ఓ చిలిపి తగువు తెరపై కొచ్చింది. బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీ ముఖ్య నేతలు ఎవరూ వైసీపీ మద్దతు కోరలేదని, అయినా వైసీపీ నేతలే మద్దతు ఇస్తామని వెంట పడుతున్నారు అన్న అర్థం వచ్చేలా కొంచెం ఘాటు వ్యాఖ్యలు చేశారు.అంతే కాకుండా, బీజేపీ దృష్టిలో వైసీపీ అంటరాని పార్టీయేననీ, అయితే, తాము బీజేపీతో కలిసే ఉన్నామనే భ్రమను సృష్టించేందుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ జాతీయ నాయకులు, వైసీపీ మద్దతు కోరారా లేదా అనే విషయాన్ని పక్కన పెడితే, వైసీపీ మద్దతు తెలిపింది అనేది మాత్రం నిజం. ఎందుకంటే, రాష్ట్రంలో ప్రచారానికి వస్తున్న ముర్ము వైసీపీ నేతలతో ప్రత్యేకంగా సమావేశం అవుతున్నారు. ముర్ముకు ముఖ్యమంత్రి జగన్ తన నివాసంలో తేనేటి విందు ఏర్పాటు చేశారు. అంటే, రాష్ట్రపతి ఎన్నికలలో వైసీపీ, ఎన్డీయే అభ్యర్ధి ద్రౌపతి ముర్ముకు మద్దతు ఇస్తోంది. అందులో మరో అభిప్రాయనికి తావు లేదు. అయితే, సత్యకుమార్ ఈ సమయంలో వైసీపీ నాయకత్వాన్ని నొప్పించే వ్యాఖ్యలు ఎందుకు చేశారు ? అంటే, అది కూడా, రెండు పార్టీల మధ్య సీక్రెట్ ఒప్పందంలో భాగమే అంటున్నారు. నేను కొట్టినట్లు చేస్తాను, నువ్వు ఏడ్చినట్లు చేయి అన్నచందంగా, బీజేపీ, వైసీపీ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని, రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. రెండు రోజుల క్రితం జరిగిన వైసీపీ ప్లీనరీలో జగన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై, మొక్కుబడిగా కొన్ని విమర్శలు చేశారు. ఆయన చేసిన విమర్శలకు సమాధానం అన్నట్లుగా సత్యకుమార్ ప్రతి విమర్శలు చేశారు. అయితే, ముఖ్యమంత్రి ప్లీనరీ వేదికగా చేసిన విమర్శలు. సత్యకుమార్ చసిన ప్రతి విమర్శలు ఉత్తుత్తి విమర్శలే తప్ప, మరొకటి కాదని, మరొకరు, మరొకరు కాదు, రెండు పార్టీల నాయకులే చెవులు కొరుక్కుంటున్నారు. బీజేపీ, వైసీపీ లవ్ స్టొరీ లో ఇదో ట్విస్ట్ అంటున్నారు. అదీ సంగతి.

# అనంతలో షాడో ఎమ్మెల్యేల... కాసుల లెక్కలు

అనంతపురం, జూలై 12, రాజకీయాల్లో కాలం కలిసివస్తే బాగా అదృష్టం పట్టినట్టే. కానీ తాను స్వయంగా ఎలాంటి పొరపాట్లూ చేయకపోయినా ఆయన పేరు అడ్డు పెట్టుకుని సోదరులు ఓవరాక్షన్ చేస్తుంటే మాత్రం చెడ్డపేరు వచ్చేది ఆ నాయకుడికే గాని తమ్ముళ్లకు కాదు. వాళ్లు తేలిగ్గా తప్పించుకుంటారు. దేశంలో రాజకీయ నాయకులు చాలామందికి బంధువులు, సోదరులతోనే ఇబ్బందులు వుంటాయి. మనోడు ఎమ్మెల్యే, మంత్రి అని చెప్పుకుని నియోజకవర్గంలో అందరి మీదా పెత్తనం చెలాయించడం చూస్తూనే వుంటాం. వింటూనే వుంటాం. ఇది ఒక్కోసారి సదరు మంత్రి లేదా ఎమ్మెల్యేకు భరించలేని భారమయి పదవికే ఎసరు పెడుతుంది. ఆంధ్రప్రదేశ్ లోని పెనుగొండ రాజకీయాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే శంకర నారాయణ పరిస్థితి సరిగ్గా ఇలాంటిదే. పెనుగొండ రాజకీయం రసవత్తరంగా మారుతోంది. మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే శంకర్ నారాయణది పెనుగొండ నియోజక వర్గం. ఇక్కడ తాను మొదటి సారిగా ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచినా.. వెంటనే అదృష్టం కలసి వచ్చింది. 2019 జగన్ మొదటి క్యాబినెట్ విస్తరణలో ఛాన్స్ కొట్టేసారు. సామాజిక సమీకరణాలు అప్పట్లో ఆయనకు బాగా కలసి వచ్చాయి. ఎమ్మెల్యే టికెట్ రాక ముందు జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన శంకర్ నారాయణపై పెద్దగా విమర్శలు లేవు. అయితే మంత్రిగా ప్రమాణం చేసిన నాటి నుంచి జిల్లాలో వివాదాలకు ఆయన కేంద్ర బిందువుగా మారారు. అధిష్టానం వరకు పిర్యాదులు వెళ్లేలా వ్యవహరించారు.అసలు ఆయన అలా కావడానికి ఆయన ప్రత్యక్ష కారణం కాదు. అంతా ఆయన సోదరులే చేస్తున్నారని పార్టీ వర్గాల్లో టాక్. పార్టీ నాయకుల కోపం, ఆగ్రహం అంతా శంకర్ నారాయణ సోదరులపైనే అంటూ కార్యకర్తలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు.శంకర్ నారాయణకు ఇద్దరు సోదరులు రవి, మల్లికార్జున్. మంత్రి అయ్యాక శంకర్ నారాయణ పూర్తిగా బిజీ బిజీగా గడిపేవారు. దీంతో నియోజకవర్గ స్థాయి పెత్తనం సోదరుల చేతిలోకి వెళ్లింది. చేతిలో అధికారం ఉంది కదా అని రవి మరింత దూకుడుగా వెళ్లేవారట. రాజకీయ కార్యక్రమాల్లోనే కాకుండా అధికారిక కార్యక్రమాలలో సైతం జోక్యం చేసుకొవడం ఎక్కువయింది. ఆ విధంగా నియోజకవర్గంలో మొత్తం పట్టుసాధించారని కూడా చెబుతుంటారు. పెనుకొండలో చీమ చిటుక్కుమన్నా.. ఏ పని జరగాలన్నా శంకర నారాయణ సోదరులకు తెలియాల్సిందే. ఈ వైఖరి కొత్తలో బాగానే ఉన్నా రాను రాను శ్రుతిమించినట్టు చెబుతున్నారు. ఫలితంగా వైసీపీ లోకల్ లీడర్సే ఎదురు తిరిగే పరిస్థితి వచ్చింది.మంత్రిగా శంకర్ నారాయణ కొనసాగినంత కాలం పార్టీ నేతలు., కార్యకర్తలు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. మంత్రివర్గం నుంచి శంకర్ నారాయణను తప్పించిన తరువాత వ్యతిరేకులంతా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దగ్గరకు వెళ్లి ఫిర్యాదు చేశారు. కానీ శంకర్ నారాయణ అన్నదమ్ముల్లో మార్పు రాలేదని టాక్. తాజాగా ఒక ఉద్యోగిని విషయంలో మాజీ మంత్రి సోదరులు వ్యవహరించిన విధానం వివాదాస్పదంగా మారింది. పెనుకొండ ఎంపిడిఓ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన ఒక ఉద్యోగిని బదిలీపై పరిగి మండలానికి వచ్చారు.జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వబోతుంటే, అక్కడి ఎంపీడీవో షాక్ ఇచ్చారట. ముందుగా వెళ్లి శంకర నారాయణ సోదరుల పర్మిషన్ తీసుకోవాలని.. ఆ తర్వాత డ్యూటీలో చేరాలని చెప్పారని సమాచారం. ఇక్కడ ఇంకో గమ్మత్తు ఉంది. ఆ మహిళా ఉద్యోగి భర్త కూడా వైసీపీ నాయకుడే. ఆయన శంకర నారాయణ వ్యతిరేక వర్గం కావడంతోనే అలా చేశారని నియోజవర్గంలో వార్త గుప్పుమంది. ఆ వర్గ పోరు కారణంగా ఆ ఉద్యోగినికి అక్కడ పోస్టింగ్ క్యాన్సిల్ చేసి మడకశిర పంపేశారని సమాచారం.

# జ్వరాలు భయం...



హైదరాబాద్, జూలై 12, జ్వరాలను నిర్లక్ష్యంగా తీసుకోవద్దని వైద్యారోగ్యశాఖ హెచ్చరికలు జారీ చేసింది. సీజనల్?వ్యాధులు, కరోనా రెండూ సేమ్?సింప్టమ్స్?ఉండటంతో ప్రజలు లైట్?తీసుకుంటున్నారు. చాలా మంది నార్మల్?ఫీవర్లే అనుకొని నెగ్లెట్?చేస్తున్నారు. దీంతో కొందరి ఆరోగ్య స్థితి విషమ స్థాయిలోకి వెళ్లే వరకు అర్థం కావడం లేదు. గత పది రోజుల నుంచిఇలాంటి సిచ్వేషన్లు ఎక్కువగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ గుర్తించింది. దీంతో అన్ని జిల్లాల డీఎం?హెచ్?ఓలకు ప్రభుత్వం అలెర్ట్‌ను సూచించింది. కరోనా వ్యాప్తికిదారితీయకుండాచర్యలుతీసుకోవాలని సర్కార్‌నొక్కి చెప్పింది.ప్రభుత్వాసుపత్రుల్లో మళ్లీ వేర్వేరు ఓపీ కౌంటర్లు అందుబాటులోకి రానున్నాయి. కరోనా వైరస్? వ్యాప్తిని నియంత్రించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఓ డీఎమ్‌హెచ్ఓ తెలిపారు. కొన్ని జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటళ్లలోనూ ఈరూల్‌ను ఇంప్లిమెంట్?చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. సాధారణ రోగాలు,జ్వరపీడితులఓపీలువేర్వేరుగాఉండటంవలన వైరస్?స్ప్రెడింగ్ కంట్రోల్‌లో ఉంటుందని అధికారులు అభిప్రాయం. గతంలో ఈ విధానంతోనే ఆసుపత్రుల్లో వైరస్?వ్యాప్తిని కంట్రోల్?చేసినట్లు వైద్యారోగ్యశాఖ గుర్తు చేస్తున్నది. అందులో భాగంగానే మరోసారి ఈ నిర్ణయం వలన సత్ఫలితాలు ఉంటాయనే భావనతో ముందుకు వెళ్తున్నట్లు ఓ అధికారి చెప్పారు.

# రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు

రాజమండ్రి ఏపీ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులోని గోష్పాద క్షేత్రంలోకి వరదనీరు భారీగా చేరింది. గోదావరి పరవళ్లు తొక్కుతుండటంతో ఆలయం మెట్లపై వరదనీరు ప్రవహిస్తోంది.మరోవైపు ఎగువ నుంచి వరదనీరు గోదావరిలోకి భారీగా వచ్చి చేరుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వరద ఉధ్ధృతి ఎక్కువ కావడంతో రాజమహేంద్రవరంలోని ధవళేశ్వరం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ అయింది. ఈ మేరకు రాష్ట్ర విపత్తుల నిర్వహణశాఖ తెలిపింది. ధవళేశ్వరం వద్ద ప్రస్తుతం ఇన్ఫ్లో, ఔట్ ఫ్లో 13.02 లక్షల క్యూసెక్కులుగా ఉంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ డా.బీఆర్.అంబేద్కర్ సూచించారు. సహాయక చర్యల్లో ప్రజలకు అధికారులు సహకరించాలన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో ... గోదావరి ఉరకలేస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి వరద ఉధృతి 48 అడుగులకు చేరడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఎగువ నుండి చేరుతోన్న వరద నీటి కారణంగా గత రెండు రోజులుగా గోదావరి నది ఉప్పొంగుతోంది.తూర్పు గోదావరి జిల్లాలోని ధవళేశ్వరం వద్ద వరద నీరు క్రమంగా పెరుగుతోంది. కాటన్ బ్యారేజ్ వద్ద ప్రస్తుతం నీటిమట్టం 4.4 అడుగుల వద్దకు చేరింది. దీంతో అధికారులు 3 లక్షల 69 వేల 259 క్యూసెక్ల మిగులు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు వద్ద కూడా గోదావరి వరద నీటి మట్టం అంతకంతకూ పెరుగుతోంది. స్పిల్ వే ఎగువన 30.050 మీటర్లు, దిగువన 20.25 మీటర్ల నీటిమట్టం నమోదయ్యింది. స్పిల్ వేలోని 48 గేట్ల ద్వారా 3 లక్షల 98 వేల 995 క్యూసెక్ల నీటిని విడుదల చేస్తున్నారు. ఊహించని రీతిలో వరదనీటి ప్రవాహం కొనసాగుతోంది.గత నాలుగు రోజులుగా కురుస్తున్న ఏకధాటి వర్షాలకు జలకళసంతరించుకుంటున్న ప్రాజెక్టుల పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యావేక్షిస్తున్నారు.వరుసగా నాలుగో రోజు భారీ వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు గ్రామాలను వరద ముంచెత్తింది. వరదలతో జనజీవనం స్తభించిపోయింది. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఏపీలో జిల్లాల్లోని పలు గ్రామాలు, పట్టణాలు అతలాకుతలమయ్యాయి. వాగులు, వాగులు, ట్యాంకులు పొంగిపొర్లడంతో కొన్ని ప్రాంతాల్లో రోడ్డు రవాణా నిలిచిపోయింది.

# కుటుంబ నియంత్రణపై విస్తృత ప్రచారం చేపట్టాలి

## జేసీ సీఎం సాయికాంత్ వర్మ

కడప విస్తృతంగా పెరుగుతున్న జనాభాను అరికట్టే చర్యల్లో భాగంగా.. జిల్లాలో కుటుంబ నియంత్రణపై విస్తృత అవగాహనతో పాటు.. ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం జేసీ సాయికాంత్ వర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జేసీ కాంత్ వర్మ మాట్లాడుతూ... ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా.. "కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటిద్దాం – నూతన అధ్యాయానికి నాంది పలుకుదాం'' అన్న నినాదాన్ని చాటి చెప్పాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా కుటుంబ నియంత్రణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. శాశ్విత కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించి జననాలు అరికట్టడంలో మనం ముందు ఉన్నప్పటికీ తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించి అధిక జనాభా పెరగకుండా.. స్థిరీకరించవలసిన ఆవశ్యకత ఉన్నందువలన, ఆధునిక తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు దృష్టి పెట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ.. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని కుటుంబ నియంత్రణకు ప్రజలాంజ్ ప్రోత్సహించాలన్నారు. ఒక బిడ్డ ముద్దు, రెండు హద్దు అనే నినాదంతో.. ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా.. కుటుంబ నియంత్రణ తాత్కాలిక, శాశ్విత పద్ధతుల విషయాలను క్లుప్తంగా వివరించారు. అనంతరం డిఎంఅండ్ హెచ్ఓ కార్యాలయ ఏవో డాక్టర్ వెంకట శివ, ఐసిడిఎస్ ఇంచార్జ్ పిడి సునందలు ప్రసంగించారు.కార్యక్రమంలో తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ సీఎం సాయి కాంత్ వర్మ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, జ్యోతి ప్రజ్వలన గావించి, ప్రార్ధన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించగా.. అనంతరం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రసవానంతర/ గర్భస్రావానంతరం/ గర్భనిరోధక సాధనం (పి.పి.యు.సి.డి.) అమర్చి నందుకు/ అమర్చుకునేందుకు ప్రోత్సహించుటలో విశిష్ట వైద్య సేవలు అందించిన వారికి ప్రశంసాపత్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ సీఎం సాయి కాంత్ వర్మ చేతుల మీదుగా అందించారు.

# సాగునీటిని విడుదల చేసిన మంత్రి దాడిశెట్టి

కాకినాడకాకినాడ జిల్లా తొండంగి మండలంలో సాగు నీటిని మంత్రి దాడిశెట్టి రాజా విడుదల చేశారు.సాగు నీటి అవసరాల కోసం నీటిని విడుదల చేసేందుకు వచ్చిన మంత్రికి వైసీపీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు.ముందుగా మంత్రి , అదికారులు ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం నీటిని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ వైర్లపై నుంచి నేలకొరిగిన చెట్టు

ఏలూరు ఏలూరులో పెను ప్రమాదమే తప్పింది. స్కూలు, , కాలేజీలకు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో మంగళవారం ఉదయం ఒక్కసారిగా విద్యుత్ వైర్ల పై నుండి ఒక చెట్టు పడిపోయింది. కలెక్టర్ బంగాళా , సత్రంపాడు, వట్లూరు వెళ్లే రహదారిలో కరెంటు వైర్లు పై చెట్టు పడిపోవడంతో రాకపోకలు స్థంభించిపోయాయి. విద్యుత్ శాఖ ఉద్యోగులు వెంటనేరంగంలోకి దిగారు.

# అరకులోయ బర్రెంగుల గ్రామ గిరిజనుల రహదారి కష్టాలు

అల్లూరి సీతారామరాజు ప్రభుత్వాలు పాలకులు మారిన గ్రామాల స్థితిగతులు మారడం లేదు.ఒక గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా ఆ గ్రామానికి రోడ్డు సౌకర్యం బాగుండాలి. కానీ నేటికీ మారుమూల గ్రామాలకు రోడ్డు నిర్మాణం కలగానే మిగిలిపోయింది. ముంచంగిపుట్టు మండలం లోని కర్రీముఖీపుట్టు పంచాయతీ పరిధి బర్రెంగుల గ్రామానికి రహదారి సౌకర్యం సరిగా లేక 7 కిలోమీటర్ల మేర కరెంటు ట్రాన్స్ఫార్మర్స్ ను గిరిజనులు మోసు కెళ్లారు. వారు మాట్లాడుతూ..గత టిడిపి ప్రభుత్వం హయాంలో మట్టి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి అర్ధాం తరంగా నిలిపివేశారు.దీనితో గర్భిణీలకు ఆస్పత్రికి తీసుకెళ్ళాలన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు.ప్రభుత్వ అధికారులు స్పందించి తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# తూంకుంటలో దుర్భర పరిస్థితులు : సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

మేడ్చల్ మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని పలు మున్సిపాలిటీ ల్లో టి పీసీసీ అధికార ప్రతినిధి హరివర్ధన్ రెడ్డి మంగళవారం పర్యటించారు. హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దుర్భర పరిస్థితులలో తూంకుంట మున్సిపాలిటీ వుంది. అలసత్వంలో అధికారులు అధికార పార్టీ నాయకులు వున్నారు. మున్సిపల్ చైర్మన్ నిర్లక్ష్యానికి సాక్ష్యంగా తానే ప్రాతినిధ్యం వహిస్తున్న 9వ వార్డు నిదర్శనమని ఆరోపించారు. హకీంపేట ఫేస్ 2( 9 వ వార్డ్) లో రోడ్లను పరిశీలించి వారి దుస్థితిని చూసి అక్కడి నుంచే మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి సమస్యను వివరించారు. మున్సిపల్ అధికారులు, టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా సమస్యను గుర్తించి పరిష్కరించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని అవసరమైతే కలెక్టర్ గారి వద్దకు కూడా వెళ్లి సమస్య తీవ్రతను తెలియజేస్తామని హరివర్ధన్ రెడ్డి హెచ్చరించారు.రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే. ప్రజలు పడుతున్న ఇటువంటి సమస్యలను పరిష్కరం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమని అయన అన్నారు.

# ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరద

మంచిర్యాలమంచిర్యాల జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరింది. ప్రాజెక్టు గరిష్ట మట్టం 148 మీటర్లు కాగా ప్రస్తుత మట్టం 145.17 మీటర్లు. గరిష్ట నిల్వ 20.18 టీఎంసీలు కాగా ప్రస్తుత నిల్వ 13.03 టీఎంసీలు. ఇన్ ఫ్లో 99,316 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 93,122 క్యూసెక్కులు. 20 గేట్లు ఎత్తి నీటిని దిగువన గోదావరిలోకి వదులుతున్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న నారాయణ,శ్రీచైతన్య శ్రీసుద, సాంజో విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి....ఎస్ఎఫ్ఐ




డోన్ జూలై 12 పట్టణంలోని నారాయణ,శ్రీచైతన్య, శ్రీసుద, సాంజో విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు విజయ్ కుమార్ తెలిపారుమంగళవారం స్థానిక నారాయణ విద్యాసంస్థ ముందు ఆందోళన నిర్వహించాడం జరిగిందిఈ సందర్భంగా ధర్నా ను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు విజయ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి నారాయణ,శ్రీచైతన్య, శ్రీసుద, సాంజో విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని2022-2023 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిలిపివేయాలని అన్నారు. నారాయణ,శ్రీచైతన్య,శ్రీసుద, సాంజో విద్యా సంస్థలు పాఠశాలకు ఉండాల్సిన టువంటి ఫైర్ సర్టిఫికేట్, మున్సిపల్ శానిటరీ సర్టిఫికేట్, పోలీస్ నా అబ్జక్షన్ సర్టిఫికెట్, లేకపోవడమే కాక, విశాలమైన తరగతి గదులు విద్యార్థులకు సరిపడా మూత్రశాలలు మరుగుదొడ్లు మొదలగు మౌలిక సదుపాయాలు లేవని తెలిపారు. అదేవిధంగా జలగలు రక్తాన్ని పీల్చి నట్టు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. మానసికంగా విద్యార్థులు ఉత్తేజం పొందడానికి అదేవిధంగా క్రీడల్లో విద్యార్థులు రాణించడానికి నారాయణ విద్యాసంస్థకు ఆట స్థలం లేదని అన్నారు అదేవిధంగా దుకాణాల్లో అమ్మే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ బ్యాగ్, టై, బెల్ట్, స్కూల్ యూనిఫామ్ మొదలైనవి పాఠశాలలోనే అమ్ముతూ పాఠశాలనే అంగడి సరుకుగా మారుస్తున్నారు. కావున విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి 2022-23 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు సాంజో స్కూల్ లో అంగడి సరుకులు గా మార్చి విక్రయిస్తున్న బుక్స్ దుకాణాన్ని ఓఇూ ప్రభాకర్ గారికి చూపించి ఓఇూ గారిని నిలదీయడం జరిగింది ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే పాఠశాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారులేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్థానిక ఓఇూ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు షేమిమ్ బేగం,పట్టణ అధ్యక్షురాలు అమృత,ఎస్ఎఫ్ఐ నాయకులు అబీబ్ బాషా, ఎస్ఎఫ్ఐ నాయకులు మాసుం, జగన్, లోకేష్, సుధాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన కార్మికులు మరియు ఆయాల సమస్యలు పరిష్కరించాలి సిఐటియు



కల్లూరు మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 18000 ఇవ్వాలని ధరలకు అనుగుణంగా మెను చార్జీలు పెంచాలని గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని పెండింగ్ బిల్లులు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని,స్కావేంజర్స్ ఆయాల నాలుగు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సిఐటియు డిమాండ్ చేసింది మధ్యాహ్న భోజన కార్మిక సంఘం స్కావెంజర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కల్లూరు యంఇఓ ఆఫీసు ముందు ధర్నా చేపట్టారు ఈ ధర్నాకు సిఐటియు నాయకులు జి ఏసు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సిఐటియు నగర నాయకులు కె సుధాకరప్ప మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అనేక అవస్థలు పడుతూ బిల్లులు సకాలంలో రాకపోయినా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేడివేడి అన్నాన్ని వడ్డిస్తున్నారని తెలిపారు ధరలు విపరీతంగా పెరగడం వల్ల నిత్యవసర వస్తువులు కొనలేక ఒకవైపు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని అధికారుల ఒత్తిళ్లు ఒకవైపు చేయడం వల్ల కార్మికులు అప్పుల పాలు కావలసి వస్తుందని తెలిపారు కార్మికులకు పని భద్రత కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని ధరలకు అనుగుణంగా విద్యార్థికి 20 రూపాయలు పెంచి ఇవ్వాలని అనేక ఆందోళన చేసిన ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని తెలిపారు నూతన విద్యా విధానం వల్ల 3,4,5 తరగతుల విద్యార్థులు హై స్కూలుకు వెళ్లడం వల్ల ఎలిమెంటరీ స్కూల్లో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికులకు ఉపాధి పోయి వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడతాయని కాబట్టి ఉపాధి కోల్పోయిన కార్మికులకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు సెలవుల రోజుల్లో స్కావెంజర్స్ స్కూల్లో పనిచేశారని గత నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా పెండింగ్లో పెట్టారని వెంటనే బకాయిలు విడుదల చేసి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని తెలిపారు అలాగే 300 మంది విద్యార్థులు ఉన్నచోట ఒకే ఆయాను నియమించి వెట్టి చాకిరి చేపిస్తున్నారని విద్యార్థులు, రూములకు అనుగుణంగా ఆయా లను అదనంగా నియమించాలని వారు డిమాండ్ చేశారు అనంతరం ఎంఈఓ ఎం శ్రీనివాసులు గారికి వినతి పత్రం సమర్పించారు

## ఆయుర్వేదం లో చక్కటి పరిష్కారమార్గాలు ఉన్నాయి: రిటైర్డ్ ఆయుర్వేద వైద్యుడు పద్మనాభ రెడ్డి,

కల్లూరు జులై 12, ఆయుర్వేదం లో చక్కటి పరిష్కారమార్గాలు ఉన్నాయని అల్లోపతి లో నయం కానీ రోగాలు సైతం ఆయుర్వేదం లో నయం అవుతున్నాయని తెలిపారు. హైదరాబాద్ లోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో హాస్పిటల్ లో లక్షల రూపాలు ఖర్చు పెట్టి వైద్యం తీసుకున్న కరీముల్లా అనే పేసేంట్ లివర్ ఫెయిల్ అయి లాస్ట్ కండీషన్ లో అక్కడి వైద్యులు ఏమి చెయ్యలే ము అని డిచార్జ్ చేయడం తో నా దగ్గర కు వచ్చాడని వెంటనే వైద్యం మొదలు పెట్టాము చనిపోతాడు అనే వ్యక్తి బ్రతికి తన పని తాను చేసుకుంటున్నాడని డాక్టర్ తెలిపాడు. అదేవిధంగా అక్బర్ అనే పెసెంట్ సర్వేకల్ స్పాండిలైటిస్ తో బాధ పడుతున్నాడని సీరియస్ కండీషన్ లో నా దగ్గర కు వస్తే ఆయుర్వేదం లో చికిత్స ఇచ్చామని అతని ఆరోగ్యం పూర్తిగా నయం అయ్యిందని తెలిపారు. ఇలాంటి సక్సెస్ కేసులు మరినో ఉన్నాయని ప్రతి బుధవా రం కృష్ణా నగర్ లో ని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ లైన్ లో ఫ్రీగా మెడికల్ క్యాంపు నిర్వహింస్తున్నా నని ఆయన డాక్టర్ పద్మనాభ రెడ్డి తెలిపారు. అవసరం ఉన్నవారు నా నెంబర్ కు 7702076042 కాల్ చెయ్యిగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాధిగ్రస్తులు, కరిముల్లా, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పరిష్కారమయ్యేదాకా క్షేత్ర స్థాయి పోరాటాలు నిర్వహిద్దాం

## కె ప్రభాకర రెడ్డిసిపియం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

కల్లూరు జులై 12, ఏ ప్రజానీకం అయితే గ్రామాల్లో పాలకవర్గ విధానాల వల్ల బాధపడుతున్నారో ఆ ప్రజలందరినీ సమీకరించి ఎక్కడికక్కడ క్షేత్రస్థాయిలో ఉదృత పోరాటాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం కర్నూలు నగరంలోని స్థానిక ఇందిరా గాంధీ నగర్ లో ఉన్న సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రామాంజనేయులు అధ్యక్షతన సిపిఎం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్ జిల్లా కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో ఐదు పట్టణ ప్రాంతాల లోని 72 వార్డులు, 27 మండలాల్లో ఉన్న 187 గ్రామాల్లో ప్రజా సమస్యలపై ఇంటింటికి సిపిఎం పేరుతో క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి, వచ్చిన సమస్యలపై ఇప్పటికే సచివాలయాలు, మండల కేంద్రాలు, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు కూడా ఆందోళనలు నిర్వహించి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చామన్నారు. నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఊదరగొడుతున్నా.. గ్రామీణ ప్రాంతాల్లో కనీస అవసరాలు సైతం తీరక, వీటికి తోడు పెరుగుతున్న ధరలతో చావలేక బతుకలేక బతికీడుస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారం కోసం పాలకులు నిధులు కేటాయించి వెంటనే పరిష్కరించకపోతే.. ఎక్కడికక్కడ క్షేత్రస్థాయిలోనే ఉధృతమైన పోరాటాలను నిర్వహించి ప్రజలకు అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ పి నిర్మల కే వెంకటేశులు జి రామకృష్ణ నారాయణ జిల్లా కమిటీ సభ్యులు యం డి ఆనంద్ బాబు, ఎండి అంజిబాబు, హనుమంతు, నరసింహ, రాజశేఖర్, రాముడు, విజయ్, లింగన్న, లక్ష్మన్న,




అలివేలమ్మ, అరుణమ్మ, వీరశేఖర్, అనుమంతు, గురుశేఖర్, మోహన్ కౌతాళం మండల కన్వీనర్ ఈరన్న, పెద్దకడుబూరు కన్వీనర్ తిక్కన్న, ఓర్వకల్ కన్వీనర్ నాగన్న, తుగ్గలి కన్వీనర్ శ్రీరాములు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ టైటిల్స్ పై మక్కువ చూపిస్తున్న అక్కినేని హీరోలు..!



ఒకప్పుడు తెలుగు సినిమాలంటే అచ్చమైన తెలుగు పేర్లనే టైటిల్స్ గా పెట్టేవారు మన ఫిలిం మేకర్స్. హీరోలు కూడా వాటికే మద్దతు తెలిపేవారు. కానీ తర్వాతి రోజుల్లో హిందీ పదాలను.. తెలుగు - ఇంగ్లీష్ పదాల కలయికతో టింగ్లీష్ పదాలను టైటిల్స్ గా పెట్టే ట్రెండ్ మొదలైంది. ఇంటర్నెర్ సోషల్ మీడియా వంటివి అందరికీ అందుబాటులోకి వచ్చిన తరువాత.. తెలుగు పదాలే అనుకునేంతగా ఆంగ్ల పదాలు మన వాడుక భాషలో భాగమయ్యాయి. దీంతో మేకర్స్ అంతా ఆ వర్డ్స్ నే టైటిల్స్ గా పెడుతున్నారు.గత దశాబ్ద కాలంలో ఇంగ్లీష్ టైటిల్స్ తో టాలీవుడ్ లో అనేక సినిమాలు వచ్చాయి. పాన్ ఇండియా చిత్రాల ట్రెండ్ మొదలైన తర్వాత యూనివర్సల్ అప్పీల్ కోసం అలాంటి పేర్లనే పెడుతున్నారు. ఈ క్రమంలో కొందరు తమ సినిమాలకు కేవలం ఇంగ్లీష్ లోనే టైటిల్స్ పెడుతూ కనీసం తెలుగు ఫాంట్ లో పోస్టర్స్ కూడా విడుదల చేయడం లేదు. ప్రస్తుతం అనేకమంది హీరోలు తాము నటించే చిత్రాలకు ఇంగ్లీష్ టైటిల్స్ పెట్టుకున్నప్పటికీ.. ప్రస్తుతం అక్కినేని హీరోలు నటిస్తున్న మూడు సినిమాలకు ఆంగ్ల టైటిల్స్ ఉండటం చర్చనీయాంశంగా మారింది.ఎప్పటికప్పుడు కొత్తదనానికి స్వాగతం పలుకుతూ ట్రెండ్ సెట్టర్ అనిపించుకున్న కింగ్ అక్కినేని నాగార్జున.. ఇంగ్లీష్ టైటిల్స్ తో అనేక సినిమాల్లో నటించారు. 'కిల్లర్' మొదలుకొని 'వైల్డ్ డాగ్' వరకూ ఎన్నో చిత్రాలకు అలాంటి పేర్లు పెట్టారు. ఇప్పుడు నాగ్ "ది ఘోస్ట్" అంటూ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో హై వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ గా ఈ మూవీ తెరకెక్కుతోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ తెచ్చుకోగా.. తాజాగా కిల్లింగ్ మెషిన్ పేరుతో గ్లిమ్స్ రిలీజ్ చేశారు. అంతేకాదు 'శివ' విడుదలైన అక్టోబర్ 5న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు.యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య కూడా తండ్రి బాటలోనే నడుస్తున్నాడు. 'జోష్' తో హీరోగా పరిచయమైన చైతూ.. '100% లవ్' 'లవ్ స్టోరీ' వంటి ఇంగ్లీష్ టైటిల్స్ తో సినిమాలు చేశారు. ఇప్పుడు "థాంక్యూ" అంటూ థియేటర్లలోకి రావడానికి రెడీ అయ్యాడు. విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూలై 22న విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేశారు. ఇప్పటికే వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి స్పందన లభించింది.ఇక హ్యాండ్సమ్ హీరో అఖిల్ అక్కినేని కూడా ఇంగ్లీష్ టైటిల్స్ విషయంలో తన తండ్రి అన్నయ్యలతో పోటీ పడుతున్నాడు. 'హలో' 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' అంటూ వచ్చిన యూత్ కింగ్.. ఇప్పుడు "ఏజెంట్" అనే సినిమాతో వస్తున్నాడు. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ స్పై థ్రిల్లర్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. దీని కోసం అఖిల్ కంప్లీట్ గా మేకోవర్ అయ్యాడు. ఫస్ట్ లుక్ లో కండలు తిరిగిన దేహంతో డిఫరెంట్ లుక్ లో అందరినీ షాక్ అయ్యేలా చేసాడు. మరికొన్ని రోజుల్లో టీజర్ రిలీజ్ కాబోతోంది. అలానే విడుదల తేదీ ప్రకటించనున్నారు.

# తాప్సీ లిస్టులో అవేంజర్స్ రోల్



సొట్టబుగ్గల సుందరి తాప్సీ మొదట తెలుగు సినిమాలతోనే రెగ్యులర్ హీరోయిన్ గా కనిపించింది. ఝుమ్మంది నాదం సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ పంజాబీ ముద్దుగుమ్మ చాలా కాలంగా తెలుగు సినిమాలతో బిజీగానే కనిపించినప్పటికీ అనుకున్నంత స్థాయిలో అయితే ఆమెకు గుర్తింపు లభించింది లేదు. దీంతో అమ్మడు బాలీవుడ్ లోకి వెళ్లి అక్కడ విభిన్నమైన సినిమాలు చేసుకుంటూ తన స్థాయిని పెంచుకునే ప్రయత్నం చేసింది.ఎప్పుడైతే జూడ్వా 2 సినిమాలో బికినీలో కనిపించిందో ఆ తర్వాత ఒక్కసారిగా అక్కడి ఆడియెన్స్ దృష్టిలో పడింది. అనంతరం రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు మాత్రమే కాకుండా విభిన్నంగా కొన్ని కంటెంట్ బేసిడ్ సినిమాలను కూడా చేసింది. పింక్ బద్లా ఇలా ఎన్నో ప్రయోగాత్మకమైమ చిత్రాల్లో నటించిన ఈ బ్యూటీ నటనకు బాలీవుడ్ ప్రేక్షకుల నుంచి పూర్తి స్థాయిలో మద్దతు లభించింది. ఎలాంటి పాత్ర చేసినా కూడా అందులో ఏదో ఒక విధంగా ఒక గుర్తింపు అయితే అందుకుంది.ఒక ప్రస్తుతం ఈ బ్యూటీ నుంచి మరొక మంచి సినిమా రాబోతోంది. ఉమెన్ లెజెండరీ క్రికెటర్ మిథాలి రాజ్ జీవిత ఆధారంగా తెరకెక్కుతున్న శభాష్ మీతు సినిమా మరికొన్ని రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.ఈ తరుణంలో ఆమె సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ లో పాల్గొంటుంది. అయితే రీసెంట్ గా ఇచ్చిన ఇంటర్వ్యూలో క్యారెక్టర్ గురించి ఒక వివరణ ఇచ్చింది. ఇప్పటికే చాలా రకాల పాత్రలు చేశానని అయితే ఇప్పటికైనా అవెంజర్స్ తరహాలో సూపర్ పవర్ క్యారెక్టర్ చేయాలని ఉన్నట్లుగా తెలిపింది.అయితే ఇదివరకే వచ్చిన పాత్రల తరహాలో కాకుండా సరి కొత్తగా ఇండియన్ నేటివిటీకి తగ్గట్టుగా ఉండే ఒక సూపర్ పవర్ఫుల్ హీరోయిన్ పాత్రలో కనిపించాలని అనుకుంటున్నట్లు తాప్సీ వివరణ ఇచ్చింది.అది పూర్తిగా ఇండియా నెటివిటి లకి తగ్గట్టుగా ఉండాలని ఎప్పుడు ఎవరు కూడా చేయని విధంగా ఉండాలి అని కూడా తాప్సి తెలియజేసింది. మరి తాప్సీ కోరికమేరకు ఎవరైనా అలాంటి క్యారెక్టర్ ను ఆమెకోసం సిద్ధం చేస్తారో లేదో చూడాలి. అలాగే తాప్సీ త్వరలోనే ఒక తెలుగు ప్రాజెక్ట్ లో కూడా నటించడానికి సిద్ధం అవుతున్నట్లు సమాచారం.

# సినిమా తేడా వస్తే డైరెక్టర్ అడ్రస్ చెబుతాడట

సినిమా తేడా వస్తే వీడి డైరెక్టర్ అడ్రస్ చెప్పేస్తా.. మీ అందరికి.. అందరూ వీడి ఇంటికి వెళ్లిపోండి.. అంటూ హీరో నితిన్ షాకిచ్చాడు. వివరాల్లోకి వెళితే.. క్రేజీ హీరో నితిన్ నటిస్తున్న తాజా చిత్రం 'మాచర్ల నియోజకవర్గం'. ఈ మూవీ ద్వారా ఎడిటర్ ఎం.ఎస్. రాజశేఖర్ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కృతిశెట్టి కేథరిన్ హీరోయిన్ లు. శ్రేష్ఠ్ మూవీస్ బ్యానర్ పై ఎన్. సుధాకర్ రెడ్డి నిఖితారెడ్డి నిర్మిస్తున్నారు. భారీ అంచనాలు పెట్టుకున్న




బాలీవుడ్ రీమేక్ 'మాస్ట్రో' ఆశించిన ఫలితాన్ని అందించకపోవడంతో హీరో నితిన్ బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకోవాలన్న కసితో చేస్తున్న సినిమా ఇది.పవర్ ఫుల్ హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న ఈ మూవీలో నితిన్ కలెక్టర్ పాత్రలో కనిపించబోతున్నారు. గత చిత్రాలకు మించి పవర్ ఫుల్ పాత్రలో నితిన్ నటిస్తున్న సినిమా ఇది. ఈ మూవీ కోసం షాకింగ్ ట్రాన్స్ ఫర్మేషన్ తో సరికొత్త మేకోవర్ లోకి మారిపోయారు. ఫస్ట్ లుక్ నుంచే ఎట్రాక్ట్ చేయడం మొదలు పెట్టిన ఈ ప్రాజెక్ట్ ఫస్ట్ ఎటాక్ అంటూ రిలీజ్ చేసిన టీజర్ తో అంచనాల్ని మరింతగా పెంచేసింది.భారీ స్థాయిలో ఆగస్టు 12న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ మూవీ ప్రమోషన్స్ ని స్టార్ట్ చేశారు. ఇప్పటికే చిల్ మారో అంటూ తొలి లిరికల్ వీడియోని విడుదల చేసిన మేకర్స్ శనివారం 'రారా రెడ్డి.. ఐ యామ్ రెడీ.. ' అంటూ సాగే స్పెషల్ ఐటమ్ నంబర్ కు సంబంధించిన లిరికల్ వీడియోని విడుదల చేశారు. అంజలి నితిన్ లపై మాసీవ్ జాతర సాంగ్ గా ఈ పాటని చిత్రీకరించారు. జానీ మాస్టర్ కంపో.జ్ చేసిన ఊర మాస్ స్టెప్పులని నితిన్ -అంజలి పోటీపడి అదరగొట్టేశారు.ఈ లిరికల్ వీడియో రిలీజ్ సందర్భంగా హీరో నితిన్ దర్శకుడు ఎం.ఎస్. రాజశేఖర్ రెడ్డిపై సరదాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫ్యాన్స్ ని ఉద్దేశించి మాట్లాడిన నితిన్ దర్శకుడిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మీ ప్రతీ ట్వీట్ చూస్తూనే వుంటానని ట్వీట్లల్లో డ్యాన్స్ చేయండన్నా..డ్యాన్స్ చేయండన్నా అని చావగొడుతుంటరు నన్ను. మీ కోసమే ఈ సినిమాలో టు హై డాన్స్ నంబర్స్ పెట్టాము. ఇప్పుడు రిలీజ్ చేసిన లిరికల్ వీడియోలో డాన్స్ తక్కువగా వుంది. కానీ ఫుల్ సాంగ్ లో మాత్రం ఇంకా ఎక్కువగా వుంటుంది. జానీ మాస్టర్ తో ఫస్ట్ టైమ్ చేస్తున్నా.. బాగుంటుందా? బాగుండదా? అని అనుకుంటుండగానే సాంగ్ మంచి హిట్ అయిపోయింది.శేకర్ ఈ మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. సో.. ఈ సినిమా తేడా వస్తే వీడి అడ్రస్ చెప్తా మీ అందరికి.. మీ అందరూ వీడి ఇంటికి వెళ్లిపోండి..అంటూ డైరెక్టర్ ని సరదాగా ఆటపట్టించాడు. నితిన్ ఆ మాటలు అంటుంటే దర్శకుడు ముందు కొంత టెన్షన్ పడినా ఆ తరువాత నవ్వేశాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట సందడి చేస్తోంది.

# 'ఇంతటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రేమను పంచారు.. థాంక్యూ'

శ్రీలంక ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న సంగతి తెలిసిందే. తినడానికి తిండి లేక అక్కడి ప్రజలు అల్లాడుతున్నారు. లంక అధ్యక్షుడిగా ఉన్న గోటబయ రాజపక్స దిగిపోవాలంటూ ఆ దేశ ప్రజలు ప్రెసిడెన్షియల్ భవనాన్ని ముట్టడించారు. ఈ విషయాన్ని ముందే పసిగట్టిన రాజపక్స అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కాగా రెండు రోజులపాటు లంకలోనే ఉన్న రాజపక్స దుబాయ్‌కు పారిపోయారంటూ వార్తలు వచ్చాయి. ఇక జూలై 13న(బుధవారం) రాజపక్స తన అధ్యక్ష పదవికి రాజీనామా చేయనున్నట్లు సమాచారం.ఇంత క్లిష్ట పరిస్థితుల్లోనూ లంకతో క్రికెట్ ఆడేందుకు వచ్చిన ఆస్ట్రేలియా క్రికెట్



విజయవంతంగా సిరీస్‌ను ముగించుకుంది. తమ దేశంలో పర్యటించినందుకు లంక అభిమానులు సైతం మ్యాచ్ వేదికగా లవ్ యూ ఆస్ట్రేలియా అంటూ ప్లకార్డులు పట్టుకొని ప్రదర్శన చేయడం హైలైట్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ఆసీస్ స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ తమ దేశానికి బయలుదేరేముందు ఇన్‌స్టాగ్రామ్‌లో ఎమోషనల్ నోట్ రాసుకొచ్చాడు. 'ఇంతటి క్లిష్ట పరిస్థితుల్లోనూ మాకు ఆతిథ్యమిచ్చినందుకు థాంక్యూ శ్రీలంక. ఈ పర్యటనకు వచ్చినందుకు మేము చాలా కృతజ్ఞులం. ఇక్కడున్నన్ని రోజులు మాపై మీరు చూపించిన ప్రేమ వెలకట్టలేనిది. మాకు ఎల్లవేళలా మద్దతునిచ్చారు. ఈ పర్యటనను మేము ఎప్పటికీ మరిచిపోలేం. మీ దేశంలో నాకు బాగా నచ్చిన విషయమేమిటంటే.. దేశంలో ఎంతటి దుర్భర పరిస్థితులు తలెత్తినా మీ ముఖం నుంచి చిరునవ్వు చెదరలేదు. మేం ఎక్కడికి వెళ్లినా మాకు ఘన స్వాగతం పలికారు. థాంక్యూ. నేను నా కుటుంబంతో కలిసి ఇక్కడకు హాలీడేకు రావడానికి ఎంతగానో ఎదురుచూస్తున్నాను' అని రాసుకొచ్చాడు. కాగా వార్నర్ లంక జాతీయ జెండాను షేర్ చేయడం ఆసక్తి కలిగించింది.ఇక ఐపీఎల్ ముగిసిన తర్వాత ఆస్ట్రేలియా ఆటగాళ్లు నేరుగా లంక పర్యటనకు వెళ్లారు. లంకలో జూన్ 7 న మొదలైన ఆసీస్ పర్యటన సోమవారం గాలేలో ముగిసిన రెండో టెస్టుతో పూర్తైంది. ఈ టూర్ లో ఆసీస్.. టీ20 సిరీస్ ను గెలుచుకుని వన్డే సిరీస్‌ను కోల్పోయింది. రెండు మ్యాచుల టెస్టు సిరీస్‌ను మాత్రం? ఆస్ట్రేలియా సమం చేసుకుంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190